# రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ (సమేతి)

## ఉపోద్ఘాతం

"రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ" (సమేతి) సొసైటి రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 క్రింద రిజిస్ట్రేషన్ చేయబడి 2000 సం॥ నుండి స్వయం ప్రతిపత్తి సంస్థగా విధులను నిర్వహిస్తుంది. ప్రస్తుతము ఈ సంస్థ ఐ.హెచ్.సి. కార్పొరేట్, మంగళగిరి నందు కలదు.

## సమేతి–ముఖ్య ఉద్దేశాలు

- వ్యవసాయ మరియు ఇతర అనుబంధశాఖల విస్తరణ అధికారులకు, విస్తరణ మరియు యాజమాన్యంలో శిక్షణ ఇవ్వడం.
- రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, అనుబంధశాఖలు, జాతీయ మరియు ప్రాంతీయ సంస్థల మధ్య సమన్వయము అభివృద్ధి చేయడం.
- వ్యవసాయ విస్తరణ, యాజమాన్య వ్యవస్థలు మరియు విధానాలలో ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి అవరోధాలను తొలగించుట.
- వ్యవసాయ విస్తరణ సేవలకు అవసరమైన యాజమాన్య పద్ధతులను అభివృద్ధి చేయుట
- విస్తరణ సిబ్బంది నైపుణ్యతను పెంపొందించుటకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను రూపొందించుట.

## శిక్షణా కార్యక్రమాలు

సాంకేతిక మరియు యాజమాన్య శిక్షణా కార్యక్రమాలతో పాటు ఇతర ప్రదేశాలలో జరిపే శిక్షణా కార్యక్రమాలు మరియు రాష్ట్ర కమీషనరేట్ వారి శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంది.

## 2022-23 కార్యాచరణ ప్రణాళిక

క్షేత్ర స్థాయి సిబ్బంది అవసరాల మేరకు, శిక్షణా కార్యక్రమములకు హాజరైన అధికారులు, రైతు శిక్షణా కేంద్ర సిబ్బంది మరియు శిక్షణ నిచ్చే సిబ్బంది సూచనల మేరకు 2022-23 సం॥నకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినది.

2022-23 వార్షిక క్యాలెండర్ నందు, సేంద్రీయ వ్యవసాయం, పొలంబడి, వ్యవసాయ వనరులు – నియంత్రణ చట్టాలు మొదలగు వాటిపై సాంకేతిక శిక్షణ, మృదునైపుణ్యాలు, సమాచార మరియు భావ వ్యక్తీకరణ పద్ధతులకు సంబంధించిన యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడినది.

ప్రతి జిల్లా నుండి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు ఒక వ్యవసాయ శాఖ అధికారి హాజరవుతారు. 26 జిల్లాల నుండి 26 మంది అధికారులు హాజరవుతారు. అదే విధంగా యాజమాన్య శిక్షణా కార్యక్రమాలకు ప్రతి జిల్లా నుండి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల నుండి ఒక అధికారి హాజరవుతారు.

2022-23 సం॥ గాను వ్యవసాయ శాఖకు చెందిన 520 అధికారులకు 20 సాంకేతిక శిక్షణా కార్యక్రమములు అదే విధంగా వ్యవసాయ మరియు ఇతర అనుబంధ శాఖలకు చెందిన 234 అధికారులకు 9 యాజమాన్య శిక్షణా కార్యక్రమములు నిర్వహించుటకు ప్రణాళిక తయారు చేయడమైనది.

ఇఇఐ (EEI) మరియు మేనేజ్ (MANAGE) వారి అనుసంధానంతో శిక్షణా కార్యక్రమాలను కూడా సమేతిలో నిర్వహించబడును. కేంద్ర ప్రభుత్వము యొక్క పథకములగు పిజిడిఎఇఎమ్ (PGDAEM), దేశి (DAESI) మరియు ఎస్‌టిఆర్‌వై (STRY) రాష్ట్రములో మేనేజ్ (MANAGE) వారి అనుసంధానంతో సమేతి(SAMETI) నోడల్ ఏజన్సీగా వ్యవహరించి అమలు చేస్తుంది.

**పిజిడిఎఇఎమ్ (PGDAEM) కార్యక్రమము:** MANAGE ద్వారా ఈ కోర్సు 2007 సం॥లో ప్రారంభించబడినది. ఈ కోర్సు నిర్వహణలో భారత ప్రభుత్వ సహకారం కలదు. ఆత్మ పథకం క్రింద ప్రారంభించబడిన వ్యవసాయ విస్తరణ నిర్వహణలో పి జి డిప్లొమా కోర్సు కొరకు సమేతిని విద్యా కేంద్రముగా గుర్తించడమైనది.

**ముఖ్య ఉద్దేశాలు**

- విస్తరణాధికారుల సాంకేతిక మరియు యాజమాన్య అంశాలలో పోటీతత్వాన్ని పెంచుట.
- వ్యవసాయ విస్తరణ రంగంలో గల నూతన విషయాల మీద విస్తరణాధికారులలో అవగాహనను పెంపొందించుట.
- స్వయంగా పాల్గొని భాగస్వామ్య నిర్ణయాలు తీసుకునేలా, విస్తరణాధికారులకు నూతన సాంకేతిక పద్ధతుల్ని మరియు పనిముట్లను సమకూర్చుట.
- వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఉత్పత్తి విలువ పెంచే సాంకేతిక నైపుణ్యత మరియు దానికి అవసరమైన విస్తరణ నమూనాలను అభివృద్ధి పరచుట.

2022-23 సంవత్సరమునకు గాను 19 మంది అభ్యర్థులు పిజిడిఎఇఎమ్ కోర్సుకు నమోదు చేసుకున్నారు. ఈ బ్యాచు అభ్యుర్థులకు మొదటి సెమిస్టరు శిక్షణా తరగతులు అక్టోబరు నెలలో మరియు మొదటి సెమిస్టరు పరీక్షలు డిసెంబరు మాసములో నిర్వహించబడినవి.

**ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా కార్యక్రమం (దేశి)**

సమేతి ద్వారా రాష్ట్రంలోని ఇన్‌పుట్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవలలో ఒక సంవత్సరం డిప్లొమా కోర్సు మేనేజ్, హైదరాబాదు వారు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 20,000/- కాగా దానిలో డీలరు రూ.10,000/- భరించవలసి ఉంటుంది. మిగిలిన రూ.10,000/- కేంద్ర వ్యవసాయశాఖ నుండి మేనేజ్ సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ కోర్సు నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో సమేతి నోడల్ వ్యవస్థ కాగా జిల్లా స్థాయిలో పీడీ ఆత్మ నిర్వహకులుగా ఉన్నారు. ప్రతి బ్యాచ్‌కి 40 మంది ఇన్‌పుట్ డీలర్లను చేర్చుకోవడం జరుగుతుంది.

అదే విధంగా మొత్తం ఫీజును (రూ. 20,000/-) ఇన్‌పుట్ డీలర్లు భరించిన యెడల సొంత ఖర్చుల (Self finance) క్రింద ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం క్రింద 2022-23 సం॥నికి 18 బ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుంది.

**గ్రామీణ యువతకు నైపుణ్యతలో శిక్షణా కార్యక్రమం** (Skill Training for Rural Youth - STRY )

ఈ కార్యక్రమమును మేనేజ్, హైదరాబాదు వారు సమేతి ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ యువతకు ఏదైనా విషయములో నైపుణ్యత మీద శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుకు జిల్లా స్థాయిలో పిడి, ఆత్మ నిర్వాహకులుగా ఉన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలలో ఏదైనా వృత్తి పరమైన నైపుణ్యత కలిగిన పని యందు శిక్షణ ఇవ్వడం. అది గ్రామీణ యువత స్వయం ఉపాధికి ఉపయోగపడుతుంది.

2022-23 సం॥నకు 10 శిక్షణా కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించి సమేతి మరియు మేనేజ్ వారి ఆధ్వర్యంలో 9 జిల్లాలలో నిర్వహించబడినవి. దీని క్రింద 163 మంది గ్రామీణ యువత ఈ శిక్షణా కార్యక్రమముల ద్వారా నైపుణ్యత పొందియున్నారు.

**సిసిఐఎన్ఎమ్ (CCINM) సమగ్ర పోషక యాజమాన్యంపై సర్టిఫికేట్ కోర్సు**

మన రాష్ట్రంలో 2021-22వ సంవత్సరంలో 9 బ్యాచ్‌లకు ఈ కోర్సు నిర్వహించబడినది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ప్రతి బ్యాచ్‌లో వ్యవసాయ సహకార పరపతి సంఘములకు చెందిన 30 మంది ఉద్యోగులకు 15 రోజుల నివాస శిక్షణ నివ్వడం జరుగుతుంది. మొత్తం కోర్సు రుసుము రూ. 12,500ను అభ్యర్థి భరించవలసి ఉంటుంది. (సెల్ఫ్ ఫైనాన్స్)

**సిసిఐఎమ్‌డి (CCIMD) పురుగుమందుల యాజమాన్యంపై డీలర్లకు సర్టిఫికేట్ కోర్సు**

వారమునకు ఒక రోజు చొప్పున, 12 వారాల పాటు, 40 మంది డీలర్లకు శిక్షణా ఇవ్వబడుతుంది. మొత్తం కోర్సు రుసుము రూ. 7,600/-ను డీలరు మాత్రమే భరించవలసి ఉంటుంది. (సెల్ఫ్ ఫైనాన్స్). ఈ కార్యక్రమము జాతీయ స్థాయిలో ఎన్.ఐ.పి. హెచ్.ఎమ్., రాష్ట్ర స్థాయిలో సమేతి మరియు జిల్లా స్థాయిలో పి.డి. ఆత్మ ద్వారా నిర్వహించబడుతుంది.